# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 55, EDITOR:CHERUKU UPENDAR, DATE : SATURDAY 17 JUNE 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 55, ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : శనివారం 17 జూన్ 2023 పేజీలు : 4 వెల : 5/-




## 22 నుంచి బోనాల పండుగ

### ముస్తాబవుతున్న హైదరాబాద్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలంగాణలో చారిత్రక ప్రసిద్ధిగాంచిన ఉత్సవం లష్కర్ బోనాల జాతర. ప్రతీయేటా ఆషాడమాసంలో అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ ప్రజలు పండగ చేస్తుంటారు. ముఖ్యంగా సికింద్రాబాద్, హైదరాబాద్ జంట నగరాల్లో బోనాల పండుగ చాలా ఘనంగా

మిగతా 3లో...

## 21 నుంచి మోడీ అమెరికా టూర్

### రెడ్ కార్పెట్ కు సిద్ధమవుతున్న అగ్రరాజ్యం

న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు



ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికేందుకు రెడీ అవుతున్నారు అమెరికాలోని ప్రముఖులు. తమ దక్కిన అద్భుతమైన అవకాశంగా అభి వర్ణిస్తున్నారు అక్కడి ప్రజా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు. ప్రధాని మోదీ రాక సందర్భంగా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్. వచ్చే వారం అమెరికా పర్యటనకు వెళ్లనున్న ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా-భారత్‌ల మధ్య వాణిజ్య సంబంధాలపై కృషి చేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు అమెరికా ప్రతినిధి అమీ బెరా గురువారం (స్థానిక కాలమానం) తెలిపారు. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ ఆహ్వానం మేరకు, ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 21 నుండి జూన్ 24 వరకు జూలో రాష్ట్ర పర్యటనలో ఉంటారు. తన పర్యటనలో, అతను రెండవసారి అమెరికా కాంగ్రెస్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తారు. బిడెన్, యుఎస్ ప్రథమ మహిళ జిల్

మిగతా 2లో...

## 'ధరణి' వింతలు..!

● ఎమ్మార్వో ఫోర్జరీ సంతకం ● పుట్టుకొస్తున్న కొత్త పంచాయితీలు ● తహశీల్దార్లకూ ఓ రేంజ్‌లో వణుకు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



ధరణితో భూ సమస్యల పరిష్కారం మాటేమిటోగానీ, కొత్త పంచాయితీలు పుట్టుకొస్తున్నాయి. ఇన్నాళ్లు రైతులకే చుక్కలు చూపించిన ధరణి.. ఇప్పుడు తహశీల్దార్లనూ ఓ రేంజ్‌లో వణికిస్తున్నది. ధరణిలో ఏ టు జడ్ కలెక్టర్లదే బాధ్యత అని ప్రభుత్వం ఢంకా బజాయించి చెబుతున్నా.. కలెక్టర్లు జారీ చేస్తున్న పట్టా పాసుపుస్తకాలపై మాత్రం తహశీల్దార్ల సంతకాలు ఉంటున్నాయి. ఎవరైతే ఫైల్ అప్రూవ్ చేస్తారో వారి సంతకమే ఉండాల్సి ఉండగా.. ధరణిలో మాత్రం అందుకు విరుద్ధంగా జరుగుతున్నది. అప్రూవల్ కలెక్టర్ ఇస్తున్నా.. సంతకం మాత్రం తహశీల్దార్లది ఉంటున్నది. రేపేమైనా కోర్టు చిక్కులు వస్తే.. ఏ పాపం ఎరగని తహశీల్దార్లు కోర్టు చుట్టూ తిరగాల్సి వస్తుంది. అసలు అన్ని పనులు కలెక్టర్లు చేయాలన్న ఆలోచనే అసంబద్ధమైనదని రెవెన్యూ

మిగతా 2లో...

## ఏం జరుగుతోంది..

## రెండు పార్టీల మధ్య ఒప్పందం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

బీజేపీ, బీఆర్ఎస్ లు ఒకే గూటి పక్షులు అన్న విమర్శ తెలంగాణ ఆవిర్భావం నుంచీ వినిపిస్తూనే ఉంది. రాష్ట్రం ఏర్పడిన తరువాత వరుసగా రెండు ఎన్నికలలో కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ విజయం సాధించేంత వరకూ కూడా ఇరు పార్టీల మధ్యా చక్కటి స్నేహ సంబంధాలు వెల్లివిరిశాయి. అయితే ఆ తరువాతే కారణాలేమైనా బీజేపీ, బీఆర్ఎస్ ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుందా అన్నట్లుగా విభేదాలు తలెత్తాయి. బీజేపీ ముక్త భారత్ నినాదాన్ని అందుకున్న కేసీఆర్ బీజేపీకి వ్యతిరేకంగా విపక్షాల ఐక్యతకు తన శక్తికి మించిన ప్రయత్నం చేశారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి, కేంద్ర ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. మోడీ ప్రభుత్వం మహా డేంజర్ అంటూ కాలికి బలపం కట్టుకుని మరీ ఒక్కో రాష్ట్రంలో పర్యటించి ప్రచారం చేశారు. తెలంగాణలో ముఖ్యమంత్రిగా దాదాపు ఏడేళ్ల పాటు కేంద్రంలోని బీజేపీ సర్కార్ తీసుకున్న ప్రతి నిర్ణయానికి తలూపి హఠాత్తుగా ప్లేటు ఫిరాయించారు. దేశానికి గుజరాత్ మోడల్ కాదు తెలంగాణ మోడల్ కావాలంటూ.. జాతీయ





రాజకీయాలలోకి అర్జంటుగా దూకేశారు. తన ఐక్యతా యత్నాలకు స్పందన కరవు కావడంతో తానే సొంతంగా జాతీయ పార్టీని ప్రారంభించేశారు. అందుకోసం తనకు ఇన్నేళ్లుగా అధికారాన్ని ఇచ్చిన తెలంగాణ సెంటిమెంటుకు గండి కొట్టేశారు. తెలంగాణ అన్న పదాన్ని పార్టీ పేరులోంచి తీసేసి భారత రాష్ట్ర సమితిగా టీఆర్ఎస్ ను మార్చేశారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేయడమే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులకు ఏ నెలకు ఆ నెల జీతాలు ఇవ్వలేని, 'తెలంగాణ మోడల్' దేశానికి ఏం చేస్తుందంటూ బీజేపీ కూడా విమర్శలు

మిగతా 3లో...

## ఇప్పట్లో ఈటల పదవిపై

## క్లారిటీ వచ్చే ఛాన్సే ఉందా?

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



ఈటల రాజేందర్‌కు కీలక పదవి వస్తోంది.. త్వరలోనే ఆయనకు ప్రమోషన్.. ఇక తెలంగాణలో ఆయనకు తిరుగుండదు.. సీఎం కేసీఆర్‌పై ఊహించని అస్త్రాన్నే బీజేపీ ప్రయోగించబోతోంది.. ఇవీ గత వారం, పదిరోజులుగా గల్లీ నుంచి ఢిల్లీ వరకూ వినిపిస్తున్న మాటలు. అంతేకాదు.. అంతా

మిగతా 2 లో...

## బీజేపీలో డైలమాకు హైకమాండ్ తెర

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలంగాణ బీజేపీలో నెలకొన్న డైలమాకు ఆ పార్టీ హైకమాండ్ తెర దించింది. బండి సంజయ్‌నే పార్టీ అధ్యక్షుడుగా ఉంటారని.. ఆయనను మార్చేది లేదని మరోసారి ఖరాఖండిగా తేల్చేసింది. నిజానికి గత నెల రోజుల వ్యవధిలో ఇలా చెప్పడం రెండో సారి. పదే పదే ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే.. తెలంగాణ బీజేపీలో పరిస్థితులు అలా ఉన్నాయి మరి. గతంలో యాక్టివ్ గా పాదయాత్రలు చేసిన బండి సంజయ్.. ఇప్పుడు నెమ్మదించారు. పెద్దగా కార్యక్రమాలు చేపట్టడం లేదు. అదే సమయంలో ఆయనకు బదులుగా మరొకరికి చాన్సివ్వాలని బలమైన నేతల వర్గం ఢిల్లీ స్థాయిలో

మిగతా 2లో...

## నగర పౌరులకు అందుబాటులో సుపరిపాలన

### మంత్రి కేటీఆర్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

కాచిగూడలో జిహెచ్ఎంసి వార్డ్ కార్యాలయ వ్యవస్థను పురపాలక శాఖ మంత్రి కే తారక రామారావుశుక్రవారం ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ ఒకే రోజు నగరవ్యాప్తంగా 150 డివిజన్ లలో వార్డ్ కార్యాల యాలను ప్రారంభించుకుంటున్నాం. వార్డు కార్యాలయం ద్వారా నగర ప్రజలకు మరింత వేగంగా పౌర సేవలు అందుతాయి. పౌర సేవలతో పాటు ప్రజా సమస్యలను



వేగంగా పరిష్కరించేందుకు

మిగతా 3లో...

## తెలంగాణలో కేసీఆర్‌కు నూకలు చెల్లాయి

### పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలంగాణ లో కేసీ ఆర్‌కు నూకలు చెల్లాయని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యానిం చారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మా ట్లాడారు. "ఇక తెలంగా ణను పాలించే అర్హత కేసీఆర్‌కు లేదు. కేసీఆర్ దోపిడికి 4 కోట్ల ప్రజలు బలి అయ్యారు. పదేళ్లలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కేసీఆర్ బొందలగడ్డ రాష్ట్రంగా మార్చారు. ఇక కేసీఆర్ అరాచక పాలనను భరించే ఓపిక ప్రజలకు లేదు. తెలంగాణను కేసీఆర్ నుంచి విముక్తి కలిగించేందుకే కాంగ్రెస్‌లో నేతలు చేరుతున్నారు. ఈ చేరికలు గాలివాటం చేరికలు కాదు. ఈ చేరికలు తెలంగాణలో

మిగతా 3లో...

## టీ కాంగ్రెస్‌లో ఫైర్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఇచ్చిన ఉత్సాహం ఏమో కానీ తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో దూకుడు రోజురోజుకు పెరు గుతోంది. మాటల్లో పదును కూడా రోజురోజుకు పెరిగి పోతుంది. అధికార బీఆర్ఎస్ పార్టీని ఒకవైపు.. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీని మరోవైపు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఒక ఆట ఆడేసుకుంటున్నారు. ఆరోపణలు గుప్పిస్తున్నారు. విమర్శల వర్షం కురిపిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తమదే విజయం అంటూ పూర్తి విశ్వాసంతో ప్రకటనలు చేస్తున్నారు. అయితే ఆ విశ్వాసం ప్రజల్లో పెల్లుబికుతున్న అభిమానం వల్ల వచ్చిందా లేక కర్ణాటక ఫలితాలు ఇక్కడ రిపీట్ అవుతాయన్న ఒక అభిప్రాయాన్ని అందరిలో కల్పించడం ద్వారా పార్టీ బలగాన్ని పెంచుకునే వ్యూహంలో భాగంగా వచ్చిందా అన్నది కాస్త తరచి చూడాల్సి ఉంది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో చేతికిలబడిన తెలంగాణ కాంగ్రెస్ నాయకులు నిన్న మొన్నటి వరకు కూడా రాష్ట్రంలో పార్టీ పొజిషన్ రెండా? మూడా? అన్న సందిగ్ధావస్థలోనే గడిపారు. అటువంటి పరిస్థితిలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా ఘన విజయం సాధించడం ఒక్కసారిగా పరిస్థితిని

మిగతా 2లో...

## టీ కాంగ్రెస్‌లో షర్మిల తుఫాను

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. కొత్త ఎత్తులు, కొత్త పొత్తులు తెరపై కొస్తున్నాయి. సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా కర్ణాటక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అద్భుత విజయంతో లెక్కలు మారిపోయాయి. అంత వరకు తెలంగాణ రాజకీ యాల్లో మూడవ స్థానంలో ఉందని అనుకున్న హస్తం పార్టీని విశ్లేషకులు



పై మెట్టుకు తీసుకు పోయారు. బీజేపీని మూడవ స్థానంలోకి నెట్టేశారు. అదే సమయంలో బీజేపీలో అంతవరకు కొంత గుంభ నంగా ఉన్న అంతర్గత విభేదాలు, ఒక్కసారిగా భగ్గుమన్నాయి. అలకలు, లు కలుకలు బయట కొచ్చాయి. అన్నిటికంటే ముఖ్యంగా పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మధ్య పార్టీ నేతలు గీతలు గీసుకున్నారు. రెండుగా కేసీఆర్ వ్యతిరేక రాజకీయ పునరేకీకరణ కోసమే.

మిగతా 3లో...

## కొనసాగుతున్న ఐటీ సోదాలు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణలో ఐటీ సోదాలు మూడో రోజు కొనసాగుతున్నాయి. లైఫ్ స్టైల్ మధుసూదన్ రెడ్డిని సీన్‌లోకి తీసుకొచ్చింది ఐటీ శాఖ. ఆయన నివాసంలో కూడా ఐటీ అధికారుల తనిఖీలు చేస్తున్నారు. మొబైల్స్ స్వాధీనం చేసుకొని విచారిస్తున్నారు. మధుసూధన్ రెడ్డి, భార్య, కుమారుడిని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే లు మర్రి, పైళ్లతో సహ మధుసూధన్ రెడ్డి నివాసాలపై సోదాలు కొనసాగుతున్నాయి. రియల్ ఎస్టేట్ భాగస్వామ్య వ్యాపార లావాదేవీలపై ఐటీ ఆరా తీస్తోంది ఐటీ శాఖ. ఇటీవలి కాలంలో

మిగతా 3లో...

## బీజేపీలో డైలమాకు
# హైకమాండ్ తెర

(మొదటిపేజీ తరువాయి)

ప్రయత్నిస్తోంది. లేకపోతే వారంతా పార్టీ మారుతారన్న ప్రచారంతో బీజేపీలో గందరగోళం ఏర్పడింది. బీజేపీ కర్ణాటకలో ఓడిపోవడం.. ఆ పార్టీ కర్ణాటక శాఖకే కాదు.. తెలంగాణలోని బీజేపీకి కూడా ఇబ్బందికరంగా మారింది. అక్కడ ఓడిపోవడంతో.. తెలంగాణలోనూ సానుకూల వాతావరణం ఉండదన్న ప్రచారం ప్రారంభమయింది. దీంతో చేరికలు జరుగుతాయని ఆశపడుతున్న నేతలకు.. షాక్ తగిలినట్లయింది. చేరుతారనుకున్న వారు వెనక్కి తగ్గడమే కాదు.. ఉన్న వారు కూడా.. పక్క చూపులు చూస్తున్నారన్న భావన బలంగా ఏర్పడింది. కొంత మంది నేతలు వివాదాస్పద ప్రకటనలు చేయడమే దీనికి కారణం. పార్టీని ఇబ్బంది పెట్టే ప్రకటనలు చేస్తే సహించేది లేదని ఈ ప్రకటనల తర్వాత హైకమాండ్ ప్రతినిధుల నుంచి ప్రకటన వచ్చింది. తర్వాత వారు సైలెంట్ అయ్యారు..అయితే వివాదాస్పద ప్రకటనలతో నే కాదు...అసలు పార్టీ పరమైన వ్యవహారాల్లోనూ కనిపించడం లేదు. కర్ణాటక ఎన్నికల ముందు వరకూ కాంగ్రెస్ పార్టీ.. బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం అవుతుందని చాలా మంది నమ్మలేదు. అదే కారణం చెప్పి.. కేసీఆర్ ను ఓడించాలంటే బీజేపీ వల్లనే అవుతుందని చాలా మంది కాంగ్రెస్ నేతలు బీజేపీలో చేరిపోయారు. అయితే ఇటీవలి కాలంలో బీజేపీ, బీఆర్ఎస్ మధ్య అండర్ స్టాండింగ్‌పై విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఇది ఆ నేతల్ని ఉక్కపోతకు గురి చేస్తోంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో దర్యాప్తు సంస్థలు కవిత జోలికి రాకపోవడం.. కేసీఆర్ కూడా బీజేపీపై విమర్శలు చేయకపోవడం కొత్త సమస్యగా మారింది. దీంతో వారు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్న ప్రచారం జరగడానికి కారణం అవుతోంది. అదే సమయంలో బండి సంజయ్ దూకుడు.. ఇతర నేతల్ని కలుపుకెళ్లలేకపోవడం.. పూర్తిగా మత పరమైన రాజకీయానికే ప్రాధాన్యం ఇవ్వడం వంటివి ఆ సీనియర్ నేతలకు నచ్చడం లేదు. ఇలాంటి వాతావరణాన్ని కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి ఉపయోగించుకుంటున్నారు. తెలంగాణ బీజేపీ సీనియర్లకు ముఖ్యంగా అసంతృప్తితో ఉన్నారనుకుంటున్న వారికి స్పష్టమైన సంకేతాన్ని బీజేపీ హైకమాండ్ పంపింది. బండి సంజయ్ ను మార్చేది లేదని చెప్పేసింది. సీనియర్లకు కీలక పదవులు ఉంటాయో ఉండవో చెప్పడం లేదు. బీజేపీలో ప్రచార కమిటీ చైర్మన్ లాంటి పదవులు ఉండవు. మరి బీజేపీలో ఉన్న నేతలంతా.. సర్దుకుపోతారా.. పోలోమంటూ కాంగ్రెస్ కు పోతారా అన్నది ఇప్పుడు కీలకంగా మారింది. వారి నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు కానుంది.

## ఇప్పట్లో ఈటల పదవిపై
# క్లారిటీ వచ్చే ఛాన్సే ఉందా?

(మొదటిపేజీ తరువాయి)

అయిపోయిందని అధికారిక ప్రకటన ఒక్కటే మిగులుందని కూడా పెద్దఎత్తున వార్తలొచ్చాయ్..! ఈ వార్తలపై కేంద్రం నుంచి ఎలా రియాక్షన్ రాకపోవడం, పైగా ఖమ్మం సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణలో నెలకొన్ని తాజా పరిణామాలపై ఫుల్ క్లారిటీ వస్తుందని అందరూ భావించారు.. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల సభ రద్దయ్యింది. దీంతో నాటి నుంచి నేటి వరకూ ఈటలపై వచ్చిన రూమర్స్‌కు ఇంకా ఫుల్ స్టాప్ పడలేదు.. పైగా అగ్రనేతలు కూడా దీనిపై మౌనం పాటిస్తుండటంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. ఈటల పదవి, ప్రమోషన్‌పై మీడియా, సోషల్ మీడియా కోడై కూసింది కానీ ఇంతవరకూ క్లారిటీ రాలేదు. అయితే.. సరిగ్గా ఇదే సమయంలో ఈటల రాజేందర్ మీడియా ముందుకొచ్చారు. ఇన్నిరోజులుగా నెలకొన్న ఈ పరిస్థితులకు ఫుల్ స్టాప్ పడుతుందని రాష్ట్ర నేతలు, అభిమానులు, కార్యకర్తలు భావించారు. అయితే.. కేసీఆర్ సర్కార్ విమర్శలు గుప్పించడం, ఇంకా కొన్ని విషయాలపై మాట్లాడారే కానీ తెలంగాణ బీజేపీలో నెలకొన్న పరిస్థితులపై కానీ.. ప్రమోషన్ గురించి కానీ కనీసం స్పందించడానికి కూడా సాహసించలేదు. కనీసం అంతా అధిష్టానం చేతిలో ఉందని కానీ.. అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని కూడా రాజేందర్ చెప్పలేదు. ఇటు రాష్ట్రంలో.. అటు కేంద్రంలో ఏం జరుగుతోందో తెలియని పరిస్థితి. రాష్ట్రంలో రైతులకు సంకెళ్లు వేయడాన్ని ఈటల రాజేందర్ తీవ్రంగా ఖండించారు. 'కిసాన్ సర్కార్ అంటూ..రైతులకు సంకేళ్లు వేస్తారా?. ఇంతకంటే దారుణం మరొకటి ఉంటుందా..? రైతులకు సంకెళ్లు వేసిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదు. పేదల భూములు గుంజుకొని పెద్ద మనుషులకు ఇస్తున్నారు. కోట్లు విలువైన భూములు గుంజుకుని లక్షలు ఇచ్చే అధికారం ఎవరిచ్చారు..?. బెదిరింపులకు, కేసులకు భయపడితే న్యాయాన్ని రక్షించుకోలేం. రైతులకు బీజేపీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది' అని ఈటల తెలిపారు. మొత్తానికి చూస్తే.. అమిత్ షా సభతో రాష్ట్ర బీజేపీలో నెలకొన్న గందరగోళానికి ఫుల్‌స్టాప్ పడుతుందని భావించినా అదేమీ జరగలేదు. పైగా గురువారం నాడు తరుణ్‌చుగ్ స్పందించి అధ్యక్ష పదవి మార్పు ఉండదని చెప్పారే కానీ ఈటల పదవి గురించి ప్రస్తావనే తీసుకురాలేదు. దీంతో ఇప్పట్లో ఈటల పదవిపై క్లారిటీ వచ్చే ఛాన్సే కనిపించట్లేదు. రాజేందర్‌కు పదవి ఇస్తారన్న వార్తల్లో నిజానిజాలెంతో తెలియాలంటే.. ఇస్తున్నామని కానీ లేకుంటే అస్సలు అలాంటిదేమీ లేదనిగానీ హైకమాండ్ నుంచి అధికారిక ప్రకటన వచ్చేంతవరకూ వేచి చూడాల్సిందే.

# ధరణి వింతలు..!

(మొదటిపేజీ తరువాయి)

వర్గాలు విమర్శిస్తున్నాయి. ఏదిఏమైనా రెండున్నరేండ్లుగా లక్షలాది పట్టాదార్?పాస్‌పుస్తకాలపై కలెక్టర్లు యథేచ్ఛగా తహశీల్దార్ల డిజిటల్ సంతకాలు పెడుతుండటం రెవెన్యూ అధికారుల్లో చర్చనీయాంశంగా మారింది.

తహశీల్దార్ల డిజిటల్ సంతకాలతో పాస్? పుస్తకాలకు అప్రూవల్స్? ఇస్తున్నారు. అదీ ఒకటీ, అరా అనుకుంటే పొరపాటే.. ధరణి మాడ్యూళ్లు ఇచ్చిన విశేషాధికారాలతో కలెక్టర్లు.. లక్షలాది పట్టదారు పాస్? పుస్తకాల్లో తాసిల్దార్ల సంతకాలు పెట్టేశారు. రెండున్నరేండ్లుగా ఈ తంతు కొనసాగుతున్నా.. సీసీఎల్?ఏ అధికారులు గానీ, సర్కారు గానీ ఈ విషయాన్ని గుర్తించకపోవడం గమనార్హం. ఇది ముమ్మాటికీ ఫోర్జరీనే అని రెవెన్యూ ఉద్యోగులు, అధికారులంతా గుర్తించినప్పటికీ బయటికి చెప్పలేకపోతున్నారు. కలెక్టర్ల ఆమోదించే ఫైళ్లపైన ఆయన సంతకానికి బదులుగా తహశీల్దార్ల సంతకాలే ఎందుకు పెట్టాలి? కలెక్టర్ సంతకం ఎందుకు పెట్టడం లేదు? ధరణి మాడ్యూళ్ల ప్రకారం రిపోర్టులు మాత్రమే తయారు చేయాలి. వారి నివేదికల ఆధారంగా కలెక్టర్ ఆమోదించొచ్చు.. తిరస్కరించొచ్చు. అలాగే ఏదైనా సమస్య పరిష్కారంలో తహశీల్దార్ నెగిటివ్ ఫీడ్ బ్యాక్ ఇచ్చినా కలెక్టర్ ఆమోదించే అవకాశం ఉన్నది. అలాంటి సందర్భాల్లోనూ తహశీల్దార్ల సంతకాలతో కలెక్టర్లు ఆమోదిస్తుంటే ఫోర్జరీ అనకపోతే ఏం అంటారని రెవెన్యూ అధికారులు ప్రశ్నిస్తున్నారు. తమకు తెలియకుండానే కలెక్టరేట్లలోని ఔట్ సోర్సింగ్ సిబ్బంది తహశీల్దార్ల డిజిటల్ సంతకాలతో పట్టాదారు పాసు పుస్తకాలు.. ఇతర ఫైళ్లను క్లియర్ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది సరైంది కాదని కలెక్టర్లకూ తెలుసు. కానీ, తన సంతకానికి బదులుగా మండల స్థాయి అధికారి సంతకంతో ఫైళ్ల క్లియరెన్స్ చేస్తున్నామని గుర్తించినా ప్రభుత్వానికి మాత్రం నివేదించడానికి జంకుతున్నారు. ధరణి పోర్టల్ లో ఆప్షన్ల మార్పుతో ఈ ఫోర్జరీ బాగోతానికి తెర పడుతుంది. కానీ, రానున్న రోజుల్లో ఏవైనా కేసులు ఎదుర్కోవాల్సి వస్తే తప్పు చేయని తహశీల్దార్లే బాధ్యులవుతారని రెవెన్యూ శాఖలో పెద్ద చర్చనే నడుస్తున్నది. భూ సంబంధ సమస్యలన్నీ కలెక్టర్లు పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశించింది. వీఆర్వో స్థాయి నుంచి కలెక్టర్? వరకు చేసే పనులన్నీ వారే నిర్వర్తించాల్సి వస్తున్నది. అప్పుడేమో ఇది కష్టమని, అసాధ్యమని ఏ కలెక్టర్ ?చెప్పే సాహసం చేయలేదు. ఇప్పుడేమో తహశీల్దార్లు ఇచ్చిన నివేదికల ఆధారంగా చేసుకుని బయోమెట్రిక్?తో వారి డిజిటల్?సంతకాలనే పెట్టేస్తున్నారు. తెలంగాణ భూమి హక్కులు, పట్టాదారు పాసు పుస్తకాల చట్టం 2020 ప్రకారం పట్టాదారు పాసు పుస్తకాల జారీ తహశీల్దార్లకే ఉంది. తహశీల్దార్లు తిరస్కరించిన ఫైళ్లను కూడా కలెక్టర్?అప్రూవల్?చేస్తే సమస్య ఎవరికి? ఎవరు బాధ్యులు? తహశీల్దార్లు చేయొద్దన్న పనులు కూడా కలెక్టర్లు పూర్తి చేస్తే ఇక్కట్లే కదా! నిజానికి అన్ని పనులు కలెక్టర్లతోనే చేయించాలన్న ఆలోచనే అసంబద్ధమని రెవెన్యూ వర్గాలు విమర్శిస్తున్నాయి. నిజానికి తహశీల్దార్లు పంపిన నివేదికను ఆమోదించి పని పూర్తి చేసే బాధ్యతను డివిజన్? స్థాయి వాళ్లకు అప్పగించొచ్చు. కానీ అధికారమంతా కలెక్టర్ల చేతిలోనే ఉంచుకోవాలనుకోవడంలోనే కుట్ర దాగి ఉన్నదన్న అనుమానాలు కలుగుతున్నాయి. కొందరు పెద్దల భూములను క్లియర్ చేయించుకునేందుకు కలెక్టర్ స్థాయిలోనైతే పనులు చకచకా అవుతాయి. అందుకే వాళ్ల సంతకాలతో కలెక్టర్లు పూర్తి చేస్తున్నారేమోనని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధరణి పోర్టల్?ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు కలెక్టర్ ?బయోమెట్రిక్?తో పరిష్కరిస్తే తహశీల్దార్ల సంతకాలే వస్తున్నాయి. ఎవరు ఫైనల్?చేస్తే వారి సంతకంతో కూడిన పత్రాలు, పాసు పుస్తకాలు రావడం కరెక్ట్. కానీ తెలంగాణలో మాత్రం కింది స్థాయి అధికారి డిజిటల్?సంతకం వచ్చేటట్లుగా ధరణి పోర్టల్‌ను రూపొందించారు. దీనినే బ్యూటీ ఆఫ్?ధరణి పోర్టల్?అని తహశీల్దార్లు ఎద్దేవా చేస్తున్నారు. తహశీల్దార్లకు?బయోమెట్రిక్, డిజిటల్?కీ ఇవ్వకపోయినా వారి సంతకం వచ్చేలా చేయడం ధరణి పోర్టల్?లోని అతి పెద్ద పొరపాటుగా చెబుతున్నారు. రానున్న రోజుల్లో ఇంకేమైనా చేయడానికి ఆస్కారం లేదని ఉన్నతాధికారులేమైనా గ్యారంటీ ఇస్తారా? అని వారు ప్రశ్నిస్తున్నారు. పెండింగ్ మ్యుటేషన్ విషయంలో ఓ తహశీల్దార్?చెక్?లిస్టులో "నాట్ రికమండెడ్ యస్ ద సెల్లర్ ఈజ్ నాట్ ద పట్టాదార్" రిమార్కుతో పంపారు. కానీ అది అప్రూవ్ అయ్యింది. ఇదే విషయమై కలెక్టరేట్‌లోని ధరణి కోఆర్డినేటర్‌ను ప్రశ్నిస్తే ఓవర్?లుక్ అయ్యిందని సమాధానమిచ్చినట్లు తెలిసింది. అప్రూవల్ పొందిన వ్యక్తి స్లాట్ బుక్ చేసుకుని వచ్చి రిజిస్ట్రేషన్ చేయమన్నాడు. ఇప్పుడు గుర్తించకుండానే రిజిస్ట్రేషన్ చేసేస్తే చేతులు మారే ప్రమాదం ఉన్నది. ఇలాగే కొన్ని జిల్లాల్లో తహశీల్దార్లు రికమండ్ చేసినా కలెక్టర్లు పెండింగులో ఉంచుతున్నారని తెలిసింది. లేదంటే కొన్ని సర్వే నంబర్లు అప్రూవ్?చేయడం, మరికొన్నింటిని పెండింగు పెట్టడమో చేస్తూ గందరగోళాన్ని సృష్టిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖరీదైన భూములు, రియల్?ఎస్టేట్? విస్తృతంగా సాగే ప్రాంతాల్లో తహశీల్దార్లు ఆమోదించిన ఫైళ్లు కూడా కలెక్టరేట్?లో పెండింగులో ఉంచుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజానికి ధరణి పోర్టల్?ద్వారా అందిన దరఖాస్తులను పరిష్కరించేందుకు పూర్తి బాధ్యతను కలెక్టర్లదే. వీటి కోసం తహశీల్దార్లు రిపోర్టు ఇవ్వాలని ఎక్కడా లేదు. అయినా ఈ తతంగం కొనసాగుతూనే ఉన్నది.

## 21 నుంచి
# మోడీ అమెరికా టూర్

(మొదటిపేజీ తరువాయి)

బిడెన్ జూన్ 22 న వైట్ హౌస్‌లో ప్రధాని మోడీకి రాష్ట్ర విందును ఇవ్వనున్నారు. అమీ బెరా, మీడియాతో మాట్లాడుతూ, "ఈ సమయంలో ఇది ఒక ముఖ్యమైన సందర్భన అని తాను భావిస్తున్నాను. మీరు జూ-భారతదేశం సంబంధాలు వృద్ధి చెందుతున్నట్లు చూస్తున్నారు. స్పష్టంగా, ఆసియాలో, ఇతర ప్రాంతాలలో భౌగోళిక రాజకీయ సవాళ్లు ఉన్నాయి, ఆపై భారతదేశం ఎదుగుతున్న ఆర్థిక శక్తి కూడా. కాబట్టి జూ-భారత్ వాణిజ్య సంబంధాలపై పని చేయడానికి అవకాశం ఉందని నేను భావిస్తున్నాను. మేము సరఫరా గొలుసుల గురించి, మహమ్మారి నుండి బయటపడటం గురించి చాలా మాట్లాడుతున్నాము. రెండు దేశాలు ఎదగడానికి నిజమైన అవకాశం ఉందని నేను భావిస్తున్నాను కలిసి."రెండు దేశాల మధ్య రక్షణ భాగస్వామ్యానికి సంబంధించిన ప్రశ్నకు సమాధానంగా, యుఎస్ కాంగ్రెస్ సభ్యుడు మాట్లాడుతూ, ప్రధాని మోడీ యుఎస్ పర్యటన నుండి స్పష్టమైన విషయాలు బయటకు రావాలని, ప్రధాని మోడీ పర్యటనలో దీనిపై చర్చ జరిగే అవకాశం ఉందని అన్నారు. ఖచ్చితంగా ఈ సందర్భనలో కొన్ని స్పష్టమైన విషయాలు బయటకు రావాలి. వాటిలో రక్షణ రంగం ఒకటి అవుతుందని నేను భావిస్తున్నాను. ఇది హెలికాప్టర్ల సహ ఉత్పత్తి కాదా? ఇది మరింత సముద్ర భాగస్వామ్యమా? అవన్నీ మనం ఒక పని కోసం చేస్తున్న పనులు. చాలా కాలం," అమీ బెరా చెప్పారు. మనది ప్రపంచంలోనే అత్యంత పురాతన ప్రజాస్వామ్యం, భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య సూత్రాల భాగస్వామ్య విలువలు, స్వేచ్ఛా మార్కెట్‌లు, అవకాశాలపై మనం కలిసి పని చేయాలి" అని ఆయన అన్నారు. దక్షిణ చైనా సముద్రంలో సముద్రంలో చైనా దూకుడు గురించి కూడా ఆయన మాట్లాడారు. దక్షిణ చైనా సముద్రంలో చైనా దూకుడు వల్ల ప్రజాస్వామ్యాలు ఏకతాటిపైకి రావాలని, భాగస్వామ్య విలువలను చూడాలని ఒత్తిడి తెస్తోందని ఆయన ఉద్ఘాటించారు. ఖచ్చితంగా, చైనా ఆసియాలో గణనను మార్చింది. దానిని మార్చడం యునైటెడ్ స్టేట్స్‌లో లేదు. కానీ చైనా, దాని దూకుడుతో దక్షిణ చైనా సముద్రం, భారతదేశం ఉత్తర నియంత్రణ రేఖలోని సముద్ర ప్రదేశంలో, నిజంగా ప్రజాస్వామ్యాలు, స్వేచ్ఛా-మార్కెట్ దేశాలు కలిసి ఆ భాగస్వామ్య విలువలను చూడాలని బలవంతం చేస్తున్నాయి. బలవంతం, కానీ చట్ట నియమం ద్వారా, పోటీ ద్వారా, అదంతా మంచి విషయం. ఈ నెల ప్రారంభంలో తన భారత పర్యటన సందర్భంగా, జూ రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, "బలవంతంగా సరిహద్దులను తిరిగి గీయాలని దేశాల జాతీయ సార్వభౌమత్వాన్ని కూడా బెదిరించే చైనా నుండి బెదిరింపు, బలవంతం ప్రపంచం చూస్తోందని అన్నారు. యుఎస్ కాంగ్రెస్ సభ్యుడు భారతదేశాన్ని అభివృద్ధి చెందుతున్న ఆర్థిక శక్తిగా అభివర్ణించారు. హిందూ మహాసముద్ర ప్రాంతం భౌగోళికంగా చాలా ముఖ్యమైనది. పట్టికలో భారతదేశం తన సముచిత స్థానాన్ని పొందగల సమయం ఇదేనని ఆయన అన్నారు. రాజకీయ వ్యవస్థలో భారతీయ అమెరికన్ల పాత్రను హైలైట్ చేస్తూ, యుఎస్‌లో గత కొన్నేళ్లుగా పరిస్థితి ఎలా మారిపోయింది, ప్రస్తుతం ఐదుగురు హౌస్ సభ్యులు ఉన్నారని, వైస్ ప్రెసిడెంట్ కూడా భారతీయ సంతతికి చెందినవారని అన్నారు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మేము స్వాగతిస్తున్నాం అని అన్నారు ఒహియో సెనేటర్ షెర్రోడ్ బ్రౌన్. ఒహియోలో బలమైన భారతీయ -అమెరికన్ కమ్యూనిటీ ఉంది. రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి మేము ఎదురుచూస్తున్నామని అన్నారు. అమెరికా పార్లమెంట్‌లో భారత ప్రధాని మాట్లాడటం గర్వించాల్సిన విషయం అని అన్నారు. ప్రధానమంత్రికి స్వాగతం పలుకుతున్నామన్నారు. ప్రధాని మోదీ ఇక్కడి రావడం ఓ చరిత్రగా నిలిచిపోతుందని అన్నా. "వచ్చే వారం, యునైటెడ్ స్టేట్స్ ? భారతదేశం మధ్య ప్రాముఖ్యతను నొక్కిచెప్పే కాంగ్రెస్ సంయుక్త సమావేశంలో పిఎం మోడీ ప్రసంగించడం మాకు గౌరవంగా ఉంటుంది" అని సెనేటర్ సిండి హైడ్-స్మిత్ యుఎస్‌లో ప్రధాని పర్యటనపై చెప్పారు.

# టీ కాంగ్రెస్‌లో ఫైర్

(మొదటిపేజీ తరువాయి)

తారుమారు చేసింది. కర్ణాటక ఫలితాలు వచ్చేవరకు తెలంగాణలో అధికార బీఆర్ఎస్ పార్టీని ఢీ కొట్టేది భారతీయ జనతా పార్టీనేనని చాలామంది భావిస్తూ వచ్చారు. ఖమ్మం, నల్గొండ వంటి జిల్లాలలో అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులు లేని పరిస్థితిని బిజెపి నేతలు బాగానే మేనేజ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న మొత్తం 119 నియోజకవర్గాలలో తాము కనీసం 80 సీట్లను గెలుచుకుంటామని జిల్లాల వారిగా లెక్కలేసారు కమలనాథులు. ఆ తర్వాత పరిణామాలు వేగంగా మారిపోయాయి ఇప్పుడు తెలంగాణలో మూడు ప్రధాన పార్టీలలో టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలో చురుకుగా కనిపిస్తున్నాయి. మొన్నటి వరకు పాదయాత్రలతో హోరెత్తిన తెలంగాణ బిజెపిలో ఇప్పుడు కాస్త స్తబ్దత నెలకొంది. ఈ స్తబ్దతను బద్దలు కొట్టడానికి ఖమ్మం జిల్లా కేంద్రంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సారథ్యంలో భారీ ర్యాలీకి తెలంగాణ నాయకత్వం ప్రణాళిక రచించింది. ఈ భారీ సభ ద్వారా రాష్ట్రంలో తమ ఉనికి మరోసారి గట్టిగా చాటే ప్రయత్నం చేసింది. అందుకోసం భారీ ఏర్పాట్లు చేసుకుంది. కానీ తెలంగాణ బిజెపి నేతలకు అశనిపాతంలా బిపోర్‌జాయ్ తుఫాన్ ఎదురయింది. పెను తుఫాను తాకిడికి తమ సొంత రాష్ట్రం గుజరాత్ తల్లడిల్లి పోతుంటే తాము ఇతర రాష్ట్రాలలో రాజకీయం చేయడం ఎందుకు అనుకున్నారో ఏమో కానీ అమిత్ షా ఖమ్మం జిల్లా పర్యటనను వాయిదా వేసుకున్నారు. ఆయన ఎప్పుడు వచ్చేది ఇప్పుడప్పుడే తేలే పరిస్థితి లేదు. అయితే వెంటనే కోలుకున్న కమలనాథలు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పర్యటనపై దృష్టి సారించారు. జూన్ 25వ తేదీన నడ్డా సభకు ఏర్పాట్లు మొదలుపెట్టారు. ఆయన నాగర్ కర్నూలు సభకు హాజరు కానున్నారు. ఇదిలా ఉంటే తెలంగాణ కాంగ్రెస్‌లో ద్విగుణీకృతమవుతున్న కొత్త ఉత్సాహం పార్టీలో పలువురి చేరికకు కారణమవుతోంది. నిర్మల్, సిరిసిల్ల వంటి జిల్లాలలో పలువురు కీలక నాయకులు ఇతర పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో చురుకుగా ఉన్నవారు సైతం బీఆర్ఎస్ పార్టీని వీడడం చర్చనీయాంశం అవుతుంది. ఈ చేరికలు ఇలా కొనసాగుతుండగానే తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఒకవైపు బిజెపపైనా, ఇంకొక వైపు బీఆర్ఎస్ పార్టీపైనా విరుచుకుపడుతున్నారు. కాంగ్రెస్ శాసనసభాపక్ష నాయకుడు మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర కొనసాగిస్తూ.. సమయం దొరికినప్పుడల్లా అధికార పార్టీ వైఫల్యాలను ఎండ కడుతున్నారు. అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామని కాంగ్రెస్ నాయకులు పదేపదే చెబుతున్నారు. ధరణి పోర్టల్ కారణంగా అధికార పార్టీ నాయకులు మాత్రమే లాభపడ్డారని జెన్యూన్‌గా భూములను కలిగి ఉన్న చాలా మంది ఇబ్బందులకు గురయ్యారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. సభలు, సమావేశాలే కాకుండా కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలోనూ చెలరేగిపోతున్నారు. తాజాగా రేవంత్‌రెడ్డి ట్విట్టర్ వేదికగా ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం సంధించారు. ఈ ధోరణిని కొనసాగిస్తూనే పార్టీ ఒకింత వీక్‌గా కనిపిస్తున్న నియోజకవర్గాలలో ఇతర పార్టీ నాయకులకు గాలమేసే కార్యక్రమాన్ని వేగవంతం చేశారు ఇటీవల నిర్మల్ జిల్లాలో కీలకమైన నేత మహేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ గూటిని వీడి బిజెపిలో చేరిన నేపథ్యంలో అక్కడ ఎంతో కొంత బలమైన నేతగా పేరున్న బీఆర్ఎస్ నాయకుడు, సీఎం కేసీఆర్‌కు సన్నిహితుడు అని భావించే శ్రీహరి రావును కాంగ్రెస్ పార్టీలోకి రప్పించుకున్నారు రేవంత్ రెడ్డి. ధరణి పోర్టల్, రీజినల్ రింగ్ రోడ్ అలైన్మెంట్‌లో అవకతవకలు, ఔటర్ రింగ్‌రోడ్డు టోల్ ఫీజు వసూలు లీజు అంశాలను టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తున్నారు ఒకవైపు ప్రభుత్వం మీద ఆరోపణలు.. ఇంకొక వైపు చేరికలే కాకుండా తెలంగాణ ప్రజలకు ఒక నిర్దిష్టమైన సంకేతాలను ఇవ్వడానికి పార్టీ అగ్ర నేతలను తెలంగాణకు రప్పించే ప్రయత్నాలను సైతం తెలంగాణ కాంగ్రెస్ నాయకులు చేస్తున్నారు. సీఎల్పీ నాయకుడు పాదయాత్ర కొనసాగిస్తున్న నేపథ్యంలో దాని ముగింపు సభకు ప్రియాంక గాంధీనిగాని, రాహుల్ గాంధీనిగాని పిలిచే సన్నాహాల్లో ఉన్నారు. అన్ని కుదిరితే జూన్ 21 లేదా 23వ తేదీలలో అగ్ర నేతల్లో ఒకరు ఖమ్మం వేదికగా జరిగే సభకు హాజరయ్యే అవకాశం ఉంది. ఇక తమ విజయ ప్రస్తానాన్ని ఖమ్మం జిల్లా నుంచి ప్రారంభించాలనుకుంటున్న తెలంగాణ కాంగ్రెస్ నాయకులు అక్కడ బలమైన నేతగా పేరు ఉన్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పార్టీలో చేర్చుకునేందుకు దాదాపు డిసైడ్ అయ్యారు. ఆయన కూడా కాంగ్రెస్ పార్టీవైపే మొగ్గు చూపుతున్నారన్న ఇండికేషన్స్ వచ్చాయి. కానీ జూన్ 14వ తేదీన పొంగులేటి తాను ఏ పార్టీలో చేరబోతున్నది చెప్పేస్తానని గతంలో చెప్పినప్పటికీ ఆయన ఎందుకో వెనుకంజవేయడం ఇప్పుడు చర్చనీయాంశం అయ్యింది. తెలంగాణలో జూన్ 14న ఆదాయపు పన్ను శాఖాధికారుల తనిఖీలు కలకలం రేపాయి. ముగ్గురు బీఆర్ఎస్ పార్టీ నేతల ఇళ్ళు, ఆఫీసులే లక్ష్యంగా ఐటి సోదాలు కొనసాగాయి. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే పైలా శేఖర్ రెడ్డి, నాగర్ కర్నూలు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డిల వ్యాపార లావాదేవీలను, ఆదాయ వ్యయాలను, ఐటి రిటర్న్‌ని పరిశీలించారు ఐటి అధికారులు. ఇదంతా ఐటి సిబ్బంది రొటీన్ వర్క్‌లో భాగమే అయినా వీటి వెనుక కేంద్రంలోని బీజేపీ పెద్దల ప్రమేయం వుందన్న ఆరోపణలు వినిపించాయి. ఇదే క్రమంలో కాంట్రాక్టర్‌గా పేరున్న మాజీ ఎంపీ పొంగులేటిపైనా బీజేపీ నేతలు నజర్ పెట్టారన్న వార్తల నేపథ్యంలోనే ఆయన ఏ పార్టీలో చేరాలనే విషయంపై నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నారని తెలుస్తోంది. మొత్తం మీద తెలంగాణలో నెంబర్ టు తామేనని నెంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ నాయకులు యమా ధీమాగా ఉన్నారు. కాంగ్రెస్ నేతల్లో కనిపిస్తున్న ఈ ధీమాను కరిగించే దిశగా బీఆర్ఎస్, బిజెపి ఎలాంటి ఎత్తుగడలు వేస్తాయో వేచిచూడాలి.

సంపాదకీయం

# గోప్యతా ఎండమావేనా

కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కోవిన్ యాప్ డేటా లీక్ అయింది. ఈ డేటాను తస్కరించిన కొందరు సోషల్ మీడియా మెసేజ్ యాప్ టెలిగ్రామ్ లో పెట్టారు. ఇవాళ టెలిగ్రామ్ లో కోవిన్ యాప్ డేటాకు సంబంధించిన లింకులు ప్రత్యక్ష్యం కావడంతో సర్వత్రా కలకలం రేగింది. ఈ వ్యవహారంతో కేంద్రం ఇరుకునపడింది. ఈ యాప్ ను కేంద్రమే నిర్వహిస్తున్న నేపథ్యంలో విమర్శలు రావడంతో విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది. కోవిడ్-19 వ్యాక్సినేషన్ కోసం కోవిన్ పోర్టల్‌లో సైన్ అప్ చేసిన వారి ఆధార్, పాస్‌పోర్ట్ నంబర్‌లతో సహా భారతీయ పౌరుల సున్నితమైన వ్యక్తిగత సమాచారాన్ని పెట్టిన టెలిగ్రామ్ గ్రూప్ ను కేంద్రం గుర్తించినట్లు తెలుస్తోంది. ఇదో ఆటోమేటెడ్ ఖాతాగా గుర్తించారు. దీంతో ఈ సమాచారం బహిరంగం చేసిన వారిపై చర్యలకు కేంద్రం సిద్ధమవుతోంది. అదే సమయంలో కోవిన్ యాప్ లో రిజిస్టర్ అయిన వారిలో ఆందోళన మొదలైంది.కరోనా టీకా అందించడానికి ఉపయోగించిన కోవిన్ యాప్ నుండి వ్యక్తుల వివరాలన్నీ లీక్ అయ్యి టెలిగ్రామ్ యాప్‌లో ప్రత్యక్షమయ్యాయన్నది ప్రస్తుతం నడుస్తోన్న వివాదం. అధికారిక ఖాతా నుండే ఇలా వివరాలు బజారులోకి ప్రవహిస్తే సమాచార గోప్యతకు, డేటా రక్షణకు పూచీ ఏమిటన్నది అందరి ఆందోళన. అలా కోవిన్ ద్వారా లీక్ కాలేదు... ఆ వివరాలన్నవి ముందే లీక్ అయి ఉండొచ్చన్నది ప్రభుత్వ వివరణ. ఎలా అయినా సరే ఒకటి మాత్రం నిజం. ప్రస్తుత అంతర్జాల యుగంలో సైబర్ స్పేస్‌లో డాటాకి ఎలాంటి భద్రతా లేదు. ఒక ప్లాట్ ఫామ్ కాకపోతే మరొకటి. ప్రభుత్వానిది కాకపోతే ప్రయివేట్‌ది. ఎలాగోలా వ్యక్తిగత సమాచారం అన్నది రక్షణ, భద్రత లేనిది. ఒకసారి సైబర్ స్పేస్‌లోకి వెళ్లిన సమాచారం వీధిలో ఉన్నట్టే. అయితే అలా జరగకుండా ఉండడానికి ప్రభుత్వం చేయాల్సినదంతా చెయ్యాలి. అనుమతి లేకుండా, ఒకరి సమాచారం వీధిలో పెడితే బాధ్యుల్ని శిక్షించాలి. నియమాలు కఠినతరం చేయాలి. ఆ దిశగా ప్రయత్నాలు వేగంగా జరగడం లేదన్నదే ఆందోళన. 2017లో సుప్రీంకోర్టు వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంచుకోవడం పౌరుల ప్రాథమిక హక్కుగా గుర్తించింది. అంటే ఆ హక్కుని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆ తీర్పు స్ఫూర్తితో డేటా పరిరక్షణ చట్టం ఇప్పటికే అమలులో ఉండాల్సింది. అయితే అలా జరగలేదు. ఐదు సంవత్సరాలు గడుస్తున్నా, సంబంధిత బిల్లు పార్లమెంట్ మెట్లెక్కలేదు. ఈలోగా జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. అయినదానికీ, కానీ దానికీ వ్యక్తుల వివరాలన్నీ వివిధ సంస్థలు సేకరిస్తున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) సాకేత్ గోఖలే రాజ్యసభ ఎంపీ మరియు టిఎంసి నాయకుడు డెరెక్ ఓబ్రెయిన్, మాజీ కేంద్ర మంత్రి పి చిదంబరంతో సహా ప్రతిపక్ష నాయకుల కొన్ని ప్రముఖ పేర్లను ప్రస్తావించారు, వారి వివరాలు ఇప్పుడు పబ్లిక్ డొమైన్ లో అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. గోఖలే కొంతమంది జర్నలిస్టుల పేర్లను కూడా పేర్కొన్నారు, వారి ప్రైవేట్ సమాచారం కూడా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉందని చెప్పారు.కోవిడ్-19 వ్యాక్సినేషన్ పొందిన ప్రతి భారతీయుడి వ్యక్తిగత వివరాలు ఈ లీకైన డేటాబేస్‌లో ఉచితంగా లభిస్తాయని అన్నారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) నాయకురాలు సుప్రియా సూలే కూడా ఆఈ నివేదికలు నిజమైతే, అవి లోతుగా సంబంధించినవి మాత్రమే కాకుండా ఆమోదయోగ్యం కానివి కూడా! ప్రభుత్వం మాకు తక్షణ వివరణ ఇవ్వాలి మరియు ఈ ఉల్లంఘనకు బాధ్యులను బాధ్యులుగా నిర్ధారించాలని అన్నారు. కోవిన్ యాప్ ఎలాంటి వ్యక్తిగత సమాచారం సేకరించలేదని కేంద్ర ప్రభుత్వ స్పష్టం చేసింది. కోవిడ్-19 టీకా నమోదు పోర్టల్, పుట్టిన తేదీ మరియు చిరునామాతో సహా ఒక వ్యక్తి యొక్క వ్యక్తిగత వివరాలను సేకరించదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. వ్యక్తి ఒక డోస్ లేదా రెండు డోస్‌లు లేదా రెండు డోస్‌లు మరియు ముందుజాగ్రత్త మోతాదును స్వీకరించిన తేదీని మాత్రమే పోర్టల్ సేకరిస్తుంది కోవిన్ డేటా లీక్‌పై వివరణాత్మక నివేదికపై కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పనిచేస్తోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.వాటిని జాగ్రత్త పరిచే బాధ్యత, భయం ఆ సంస్థలకు లేదు. దుర్వినియోగం చేసినా ఏమీ చేయలేని స్థితి. లేదా చిన్న చిన్న శిక్షలు జరిమానాలతో సరి. ఇప్పుడున్న స్థితిలో అంతర్జాతీయ సంస్థలు తప్పుచేసినప్పుడు కట్టడి చేయడం అసాధ్యం. కాబట్టి డేటా పరిరక్షణ చట్టం వెంటనే పట్టాలకెక్కాలి. యూరప్ దేశాలు మంచి పకడ్బందీ చట్టాన్ని అమలు చేస్తున్నాయి. వాటన్నింటినీ పరిశీలించి మన దేశం కూడా సమర్ధవంతమైన వ్యవస్థను ఏర్పరుచుకోవాలి. అన్ని లావాదేవీలకు, వ్యవహారాలకు సైబర్ స్పేస్ కీలకమైన వేళ, డేటా సురక్షితంగా ఉంచాల్సిన అవసరం ఉంది. లేదంటే ప్రమాదం.

## తెలంగాణలో కేసీఆర్‌కు
# నూకలు చెల్లాయి

(మొదటిపేజీ తరువాయి)

ఈ చేరికలు తెలంగాణ ప్రజల చైతన్యానికి ప్రతీక. తెలంగాణ దారిదోపిడీ దొంగలు హరీష్, కేటీఆర్. కేసీఆర్ పుట్టకపోయుంటే తెలంగాణ వచ్చేది కాదని కేటీఆర్ అన్నారు. కేటీఆర్ పుట్టకముందే తెలంగాణ ఉద్యమం పుట్టింది. పాలమూరు బిడ్డ చిన్నారెడ్డి ఆనాడు ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఎలక్షన్లు, కలెక్షన్ల కోసమే 2001లో కేసీఆర్ టీఆర్ఎస్ పెట్టారు. 22 ఏళ్లు జెండా మోసిన గంగాపురం రాజేందర్‌కు న్యాయం జరిగిందా? దోపిడీదారులను పొలిమేరలు దాటే వరకు తరమాలి. ఆ బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుంది. నల్లమల అడవుల్లో అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలి." అని రేవంత్ అన్నారు.

## గల్ఫ్ జెఏసి కరీంనగర్ జిల్లా
# అధ్యక్షుడిగా చిలుముల రమేష్

జగిత్యాల - ప్రభాత సూర్యుడు : దుబాయి, యూఏఈ లో 16 సంవత్సరాలు పనిచేసిన అనుభవం, అక్కడ మన గల్ఫ్ కార్మికుల కోసం చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి చిలుముల రమేష్ ను గల్ఫ్ జెఏసి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ జెఏసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్ తెలిపారు. శుక్రవారం నాడు జగిత్యాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ మేరకు రమేష్ కు నియామక పత్రం అందజేశారు. గల్ఫ్ వలస కార్మికుల హక్కులు, సంక్షేమం పట్ల రమేష్ కు ఉన్న నిబద్ధత, నాయకత్వ లక్షణాలను గల్ఫ్ జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వదేశ్ పరికిపండ్ల కొనియాడారు.

# టీ కాంగ్రెస్‌లో షర్మిల తుఫాను

(మొదటిపేజీ తరువాయి)

విడిపోయారు. రహస్య భేటీలు, నాయకుల ఢిల్లీ యత్రాలతో మీడియా కథనాలు, మేధావుల విశ్లేషణలతో బీజేపీ ఇమేజ్ డ్యామేజైంది. దీనికి తోడు గత నాలుగైదు నెలలకు పైగా, ఇటా అటా అని ఊగిసలడుతున్న బీఆర్ఎస్ బహిష్కృత నాయకులు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి శ్రీనివాస రావు చివరకు హస్తంతో చేతులు కలిపేందుకు సిద్దమవడంతో కాంగ్రెస్ పార్టీ ఇమేజ్ ఇంకొంత పెరిగింది. బండిని మార్చేది లేదని బీజేపీ నేతలు స్పష్టం చేసినా రాష్ట్రకార్యవర్గాన్ని విస్తరించినా, ఫలితం కనిపించడం లేదు. అయితే కర్ణాటక విజయంతో మంచి ఊపు మీదున్న కాంగ్రెస్ పార్టీలో అంతా బాగుందా? విభేదాలు తొలిగి పోయాయా? అంటే లేదనే సమాధానమే వస్తోంది. నిజానికి, కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం కనిపిస్తున్న ప్రశాంతత తుపాను ముందు ప్రశాంతత మాత్రమే, అనే మాటలు వినిపిస్తున్నాయి. కర్ణాటక ఫలితాలు తెలంగాణ కాంగ్రెస్ లో జోష్ ను పెంచాయి కానీ అదే సమయంలో తెలంగాణ పార్టీ వ్యవహారాల్లో కర్ణాటక పీసీసీ అధ్యక్షుడు, ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రమేయం పెరగడం టీ పీసీసీ అధ్యక్షడు రేవంత్ రెడ్డి వర్గాన్ని ఆందోళనకు గురిచేస్తోందని అంటున్నారు. ముఖ్యంగా వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు దివంగత కాంగ్రెస్ నాయకుడు వైఎస్సార్ కుమార్తె వైఎస్ షర్మిల తమ పార్టీని ని కాంగ్రెస్ లో విలీనం చేస్తున్నారని వస్తున్న వార్తలు పార్టీలో దుమారం రేపుతున్నాయి. నిజానికి కర్ణాటక ఎన్నికలకు ముందు బీజేపీలో కనిపించిన ప్రశాంతతే ఇప్పుడు కాంగ్రెస్ లో కనిపిస్తోందని అంటున్నారు.షర్మిల విషయంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వ్యక్తం చేసిన అభ్యంతరం పార్టీలో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కాగా కర్ణాటక ఫలితాలు వెలువడిన వెంటంటే షర్మిల బెంగుళూరు వెళ్ళారు. డీకే శివకుమార్ ను కలిసి అభినందనలు తెలిపారు. అలాగే అది జరిగిన వారం పదిరోజుల వ్యవధిలో ఆమె మరో మారు బెంగుళూరు వెళ్లి డీకే శివకుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇక అక్కడి నుంచి షర్మిల వైఎస్సార్ ? టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తున్నారని టీపీసీసీ పగ్గాలు చేపట్టనున్నారనే ప్రచారం మొదలైంది. అయితే ఆమె ఆ వార్తలను ఖండిచారు. అయినా షర్మిల విషయంలో కాంగ్రెస్ పార్టీలో గందరగోళం కొనసాగుతూనే వుంది. ఆమెను పార్టీలోకి ఆహ్వానించే విషయంలో అభిప్రాయ బేధాలు భగ్గుమంటున్నాయి. వైఎస్సార్ తో కలిసి పనిచేసిన సీనియర్ నాయకులు షర్మిలకు స్వాగతం పలుకుతున్నారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరితే స్వాగతిస్తామని టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా ప్రకటించారు. మరోవైపు డీకే శివకుమార్ ద్వారా రేవంత్ రెడ్డికి చెక్ పెట్టేందుకు షర్మిలను అస్త్రంగా ప్రయోగిస్తున్నారని రేవంత్ రెడ్డి వర్గం ఆరోపిస్తోంది.రేవంత్ రెడ్డి, తాజాగా తాను పీసీసీ అధ్యక్షునిగా ఉన్నంతవరకు తెలంగాణలో షర్మిల రాజకీయాలు సాగనీయనని తేల్చి చెప్పారు. ఒక విధంగా శపథమే చేశారు. ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్నదే ఆంధ్ర పాలన నుంచి విముక్తి కోసం. ఇప్పుడు రాష్ట విభజనకు వ్యతిరేకంగా పనిచేసిన ఆంధ్ర పాలకులను ఎలా పార్టీలో చేర్చుకుంటాం అని ప్రశ్నిస్తున్నారు. ఏపీకి చెందిన షర్మిల వచ్చి తెలంగాణలో నాయకత్వం వహిస్తానంటే ఎలా ఊరుకుంటామంటూ నిప్పులు చెరిగారు. షర్మిల ఏపీ కాంగ్రెస్‌కి పని చేస్తే స్వాగతిస్తానంటూ హితవు పలికారు. షర్మిల ఏపీసీసీ చీఫ్‌గా పని చేస్తే.. సహచర పీసీసీ అధ్యక్షునిగా వెళ్లి ఆమెను మర్యాదపూర్వకంగా కలుస్తానని చెప్పుకొచ్చారు. అంతే కానీ.. తెలంగాణలో ఆమె నాయకత్వంలో పనిచేసేది లేదని కుండబద్దలు కొట్టేశారు. తాను కాంగ్రెస్ లో ఉన్నంత వరకు షర్మిల నాయకత్వం తెలంగాణలో రానివ్వనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.అదలా ఉంటే రాహుల్ గాంధీ, ప్రధానంగా 2024 లోక్ సభ ఎన్నికలపై దృష్టిని కేద్రీకరించినందున, ఈ సవత్సరం చివర్లో తెలంగాణ సహా జరిగే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల బాధ్యతలను కాంగ్రెస్ అధిష్టానం ప్రియాంకా వాద్రా అప్పగించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఆమె ఇప్పటికే మధ్య ప్రదేశ్ లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. త్వరలో తెలంగాణలోనూ ప్రియాంక పర్యటించనున్నారు. ముఖ్యంగా జూపల్లి, పొంగులేటి సహా మరికొందరు ముఖ్య నాయకుల చేరికలు ఆమె సమక్షంలో అదీ కూడా నల్గొండ వేదికగా జరగనున్నాయని అంటున్నారు. రాహుల్ గాంధీతో ఉన్న సన్నిహిత సంబంధాలతో ఇంతకాలం సీనియర్ నాయకులపై పైచేయి, సాధిస్తూ వచ్చిన రేవంత్ రెడ్డిపై ఇక సీనియర్ నాయకులు పైచేయి సాధించే అవకాశం లేక పోలేదని అంటునారు. అందుకే రేవంత్ రెడ్డి తాను పీసీసీ చీఫ్ గా ఉన్నంత వరకు షర్మిలను గాంధీ భవన్ మెట్లు ఎక్కనీయనని శపథం చేశారని అంటున్నారు.

# 22 నుంచి బోనాల పండుగ

(మొదటిపేజీ తరువాయి)

జరుపుకుంటారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాల పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సం బోనాల పండుగకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ యేడు ఆషాడమాస బోనాలకు హైదరాబాద్ మహానగరం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. నగరంలోని ప్రధాన అమ్మవారి ఆలయాలను సమీక్షించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఏర్పాట్లపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.జూన్ 19 నుంచి 21 వరకు బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవం జరుగనుంది. అనంతరం 22వ తేదీ నుంచి జులై 20 వరకు భాగ్యనగరంలో ఆషాడమాస బోనాల ఉత్సవాలు జరుగనున్నాయి. ఈనెల 22న గోల్కొండ జగదాంబిక అమ్మవారికి రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో తొలిబోనం సమర్పించనున్నారు. జులై 9న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి జాతర, జులై 10న రంగం కార్యక్రమం ఉంటుంది.జులై 16న లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారికి బోనాలు జరుగనున్నాయి. జులై 20న చివరి బోనంతో నగరంలో బోనాల ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ పండుగకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్ల నిధులు విడుదల చేసిన సంగతి తెలిసిందే.

## ఏం జరుగుతోంది..
# రెండు పార్టీల మధ్య ఒప్పందం

(మొదటిపేజీ తరువాయి)

ఎక్కుపెట్టింది. అదే సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుట్ల కవిత, ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఆరోపణలు ఎదుర్కొనడమే కాకుండా ఈడీ, సీబీఐ విచారణకు కూడా హాజరయ్యారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని.. ఎనిమిదేళ్లలో సీఎం కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చారంటూ కేసీఆర్ పై బీజేపీ రాష్ట్రనాయకత్వం, కేంద్ర నాయకత్వమే కాదు.. కేంద్ర మంత్రులు కూడా విమర్శల దాడి చేశారు. అయితే ఇదంతా గతం ఇటీవల కొంత కాలంగా కేసీఆర్ బీజేపీ మాటెత్తడం లేదు. బీజేపీ కూడా కేసీఆర్ పై విమర్శల తీవ్రతను ఒకింత తగ్గించింది. కర్నాటక ఎన్నికల ఫలితమే.. ఈ ప్లేట్ ఫిరాయింపునకు కారణమని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో బలం ఉన్న కాంగ్రెస్ ను బలహీనం చేయడమనే వ్యూహంలో భాగంగా ఇంకా స్పష్టంగా చెప్పాలంటే.. మోడీ కాంగ్రెస్ ముక్తభారత్ లక్ష్యం కోసం కేసీఆర్ తెలంగాణలో బీజేపీకి హైప్ ఇచ్చి బలోపేతం చేశారు. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితం తరువాత కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణలో కాంగ్రెస్ ను ఇగ్నోర్ చేయడం ద్వారా బలహీనపరుద్దామన్న తమ వ్యూహం బెడిసి కొట్టిందని తెలుసుకున్నారు. దీంతో రెండు పార్టీలకూ ఇప్పుడు కాంగ్రెస్సే ప్రధాన వైరిపక్షమైపోయింది. దీంతో ఇప్పటి వరకూ పరస్పర విమర్శలు ఆరోపణలతో రక్తికట్టించిన డ్రామాకు తెరతీసి ప్రధాన శత్రువైపై జమిలిగా విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. మొత్తం మీద తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీల ఉమ్మడి వ్యూహం బెడిసికొట్టిందని పరిశీలకులు భావిస్తున్నారు.

## నగర పౌరులకు
# అందుబాటులో సుపరిపాలన

(మొదటిపేజీ తరువాయి)

జిహెచ్ఎంసి అధికార యంత్రాంగానికి వీలు కలుగుతుందని అన్నారు. వార్డు స్థాయిలో కార్పొరేటర్లు ఉన్నారు కానీ అధికార యం త్రాంగం ప్రత్యేకంగా లేకపోవడం వలన ఈ వార్డు కార్యాలయ వ్యవస్థను తీసుకువచ్చాం. నగర పౌరులకు సుపరిపాలన అందించాలన్న సదుద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. రాజకీయాలకు అతీతంగా ఈ వ్యవస్థ విజయవంతానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.

**మంత్రి కేటీఆర్ ముందు టిఆర్ఎస్ నాయకుల బాహాబాహి**

కాచిగూడ డివిజన్లో నూతన మున్సిపల్ వార్డు కార్యాలయాన్ని ప్రారంభించేందుకు వచ్చిన మంత్రి కేటీఆర్ ముందే నాయకుల పోటాపోటీ నినాదాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అవినీతికి పాల్పడుతున్నాడని, పార్టీ సీనియర్ నాయకులను కార్యకర్తలను పట్టించుకోవడంలేదని, దళిత బంధు తరహా పథకాలలో అవినీతికి పాల్పడుతున్నాడని అంబర్పేట నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి మంత్రి కేటీఆర్ కి ఫిర్యాదు చేసారు. దాంతో ఎడ్ల సుధాకర్ రెడ్డి వర్గీయులు ఎమ్మెల్యే వర్గీల మధ్య స్వల్ప తోపులాట చేసుకుని పోటాపోటీగా నినాదాలు చేశారు. పోలీసులు వెంటనే స్పందించి ఇరువర్గాలను పంపించేశారు.

## కొనసాగుతున్న
# ఐటీ సోదాలు

(మొదటిపేజీ తరువాయి)

బిఆర్ఎస్ నేతలతో మధుసూధన్ రెడ్డి జరిపిన లావాదేవీలపై ఎంక్వయిరీ చేస్తోంది. హైదరాబాద్ భారీ ప్రాజెక్టులు చేపట్టిన సంస్థతో జరిగిన ఒప్పందాలపై దర్యాప్తు చేస్తోంది. బీఆర్ఎస్ నేతల రియల్ ఎస్టేట్ సిండికేట్ పై ఐటీ కన్నేసింది. ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి ఇళ్లతో పాటు వారి బంధువులు, కార్యాలయాల్లో మూడో రోజు సోదాలు నిర్వహిస్తున్నారు ఆదాయ పన్ను శాఖ అధికారులు. హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఈ ఐటీ రైడ్స్ జరుగుతున్నాయి. ఇప్పటికే పలు కీలక పత్రాలతో పాటు కంప్యూటర్ హార్డ్ డిస్క్ లు బ్యాంక్ లాకర్స్ ను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. సుమారు 60 ప్రాంతాల్లో 400 మంది ఐటీ అధికారులు ఈ సోదాల్లో పాల్గొంటున్నట్లు సమాచారం. ఆదాయ పన్ను శాఖ అధికారులు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి ఇళ్లలో సోదాలు కొనసాగిస్తున్నారు. నిన్న(బుధవారం) అంతా నివాసాలు, అలాగే కుటుంబ సభ్యులు, బంధువుల వివరాలు రాబట్టిన అధికారులు నేడు వారి వ్యాపార లావాదేవీల గురించి ఆరా తీస్తున్నారు. ఎమ్మెల్యే మర్రి శేఖర్ రెడ్డికి సంబంధించిన కంపెనీలు వాటికి సంబంధించిన ఆడిటర్లు వారి ఆర్థిక లావాదేవీల పై ఐటీ దృష్టి పెట్టింది. అంతేకాకుండా గత రెండేళ్లుగా కంపెనీకి సంబంధించిన వ్యాపార వ్యవహారాలు వారు చెల్లిస్తోన్న పన్నులుకూ మధ్య భారీ వ్యత్యాసాన్ని ఐటీ అధికారులు గుర్తించినట్టు తెలుస్తోంది. మరోవైపు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ భార్య వనితా రెడ్డికి చెందిన తీర్థా గ్రూప్ సంస్థ, వైష్ణవి వ్యాపార సంస్థలకు సంబంధించిన లావాదేవీలను కూడా ఐటీ అధికారులు పరిశీలించినట్లు తెలుస్తోంది. అలాగే తీర్థా గ్రూప్ కు డైరెక్టర్ గా ఉన్న వనితా రెడ్డి బంధువుల ఇళ్లలో కూడా సోదాలు జరిపి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారట ఐటీ అధికారులు. అలాగే హైదరాబాద్, బెంగళూరులో సాగించిన వెంచర్లు, విల్లాల అమ్మకాల్లో నగదు లావాదేవీలపై కూడా ఆరా తీస్తున్నారు. అందులో భాగంగా ఎమ్మెల్యేలు వారి కుటుంబ సభ్యుల పేర్లతో ఉన్న బ్యాంకు లాకర్లను గుర్తించగా కీలక డాక్యుమెంట్లు, విలువైన ఆభరణాలు గుర్తించినట్లు సమాచారం. గత కొన్ని రోజులుగా జరుగుతోన్న ఐటీ సోదాలపై నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి స్పందించారు.

గతంలోనూ ఇలాగే తమ కంపెనీల్లో ఐటీ సోదాలు జరిగాయని ఎమ్మెల్యే అన్నారు. అప్పుడు లావాదేవీల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని ఆదాయ పన్ను అధికారులే రెండు అవార్డులు ఇచ్చారని చెప్పారు. ఇప్పుడు కూడా అలాగే సోదాలు చేసి మరో రెండు అవార్డులు ఇస్తారని అన్నారు. గత రెండు రోజులుగా తమ కంపెనీల్లో సోదాలు చేస్తున్నారని, ఈ సోదాలు ఎప్పుడు పూర్తవుతాయో తెలియదని అన్నారు. ఐటీ అధికారులు తీను సహనాన్ని పరిక్షించేలా ఉందని అసహనం వ్యక్తం చేశారు. కానీ ఐటీ అధికారులు అడిగిన వివరాలు అన్నీ అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అయితే సోదాల్లో తమ సంస్థల ఉద్యోగుల పట్ల అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారనిన తెలుస్తోందని, అలాంటి పద్దతి మంచిది కాదని హితవు పలికారు. ఏదైనా లోపాలు ఉంటే అందుకు తగిన పన్నులు కట్టించుకోవాలిగానీ ఇలా చేయడం సరికాదన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమంలా దశాబ్ది ఉత్సవాలు

**- జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్**




విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పిటిసి దేవదాస్ గౌడ్

**అబ్దుల్లాపూర్‌మెట్ – ప్రభాత సూర్యుడు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు అధికార బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమంలా ఉందని రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండల జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్ విమర్శించారు. జెడ్పిటి బింగి దేవదాస్ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించి నాలుగు సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శుక్రవారం హయత్‌నగర్‌లోని అబ్దుల్లాపూర్‌మెట్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని జెడ్పిటిసి చాంబర్‌లో విలేఖరులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ నాలుగు సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి నివేధిక తెలియజేశారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని పలు గ్రామాలలో జెడ్ నిధుల నుండి సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు, మహిళా భవనాల ఏర్పాటు, అంగన్ వాడి స్కూల్లలో మరుగుదొడ్లు, 8 జిల్లా పరిషత్ పాఠశాలలో 24 లక్షల రూపాయల నిధులతో మౌళిక సదుపాయాల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు చేసామని తెలిపారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన నాలుగు సంవత్సరాల కాలంలో 2 కోట్ల 10 లక్షల రూపాయల నిధుల మంజూరు అయినట్లు వివరించారు. మంజూరైన నిధులన్నింటిని పూర్తి స్థాయిలో మండల అభివృద్ధికి కేటాయించినట్లు తెలిపారు.

**ప్రచార కార్యక్రమంలా దశాబ్ది ఉత్సవాలు**

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం సుమారు 105 కోట్ల రూపాయల వ్యయంతో 20 రోజులపాటు నిర్వహిస్తున్న రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు కేవలం బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమంలాగ ఉందని, ప్రజాధనం,అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందిని రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండల జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్ విమర్శించారు. నీళ్ళు,నిధులు, నియామకాలు మరియూ తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఏర్పడ్డ తెలంగాణ ఆబాసు పాలయ్యిందని అన్నారు. దళిత ముఖ్యమంత్రి, 3 ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్‌రూం ఇండ్లు , నిరుద్యోగ భృతి, ఋణ మాఫీ ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ ఏర్పడ్డ 9 సంవత్సరాలలో ఇచ్చిన ఏఒక్క హామీని కూడా నెరవేర్చకపోగా, మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని 5 లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా మార్చారిని అన్నారు. రాష్ట్రాన్ని పూర్తిగా తాగుబోతు రాష్ట్రంలాగ మార్చారని అవేధన వ్యక్తం చేశారు. కొత్త రేషన్ కార్డులు , పించన్లు, బిసి కార్పొరేషన్ లోన్‌లు లేవని, అధిక విద్యుత్ బిల్లులు వసూల్లు చేస్తు పేద ప్రజల నిడ్డి విరుస్తున్నారని అన్నారు. కేజీ టూ పిజీ విధ్య ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. వ్యవసాయం రంగా పూర్తిగా కుంటుపడిందని, రైతు బంధు పేరుతో భూస్వాములకు దోచి పెడుతున్నారని, గ్రామాలలో సర్పంచులు చేసిన పనులకు బిల్లులు రాకు ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. సాగునీరు సాకుతో కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో కోట్లు కొల్లగొట్లారని అన్నారు. ధరణి పేరుతో రాష్ట్రంలో దాదాపు 25లక్షరాల ఎకరాల అసైన్డ్,భూదాన్ భూములను పేదల నుండి బలవంతంగా లాక్కొని ప్రభుత్వం రియల్ వ్యాపారం నిర్వహిస్తుందని తెలిపారు.

### ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ

## పథకం పై అవగాహన కార్యక్రమం

**తుగ్గలి - ప్రభాత సూర్యుడు :** మండల కేంద్రమైన తుగ్గలి లోని స్థానిక స్త్రీ శక్తి భవనం నందు శుక్రవారం రోజున ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకంపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హార్టికల్చర్ హెచ్.ఓ దస్తగిరి మాట్లాడుతూ హార్టికల్చర్ లో సబ్సిడీ లోన్స్ గురించి మరియు ఫుడ్ ప్రాసెస్ లోన్స్ గురించి వివరించారు.అదేవిధంగా వెలుగు ఏపిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ ఎన్ఆర్ఎల్ఎం స్కీం ద్వారా సోలార్ డ్రయ్యర్లు 35000 సబ్సిడీ తో అందివ్వడం జరుగుతుందని, దీనిద్వారా రోజుకు దాదాపు 300 నుండి 500 రూపాయల వరకు ఆదాయం పొందవచ్చని, గ్రామీణ ప్రాంత మహిళలకు ఇది మంచి అవకాశం కావున అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రైతులు, సిసిలు,డిఆర్ లు,విఓఏ లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే

# మళ్లా బర్రెకుంటకు మురుగు మళ్లిస్తరు

- 40ఏండ్లు అధికారంలో ఉండి అంబేద్కర్‌వాసుల కష్టాలు తీర్చలే
- గొప్పలు చెప్పుకోవడానికి తప్ప గత పాలకులు చేసిందేమిలేదు
- ప్రశ్నించాల్సిన సమయంలో ప్రశ్నించకపోతే మోసపోతూనే ఉంటం
- నాడు నేడు మంథని మార్పుపై ప్రజలు ఆలోచన చేయాలి
- దశాబ్ది ఉత్సవాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్




**మంథని – ప్రభాత సూర్యుడు :** నాలుగు రోజులైతే పుట్ట మధు కనబడదని, కనబడకుండా చేస్తామని ప్రచారం చేస్తున్నారని, తాను కనబడకుండా పోయి అధికారం కాంగ్రెస్‌కు ఇస్తే మళ్లా బర్రెకుంటకు మురుగు నీళ్లు మళ్లిస్తరని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్బావ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా శుక్రవారం మంథనిలో నిర్వహించిన పట్టణ ప్రగతి దినోత్సవం సందర్భంగా స్థానిక గాంధీచౌక్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో జడ్పీ చైర్మన్ పుట్ట మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009లో తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తే తనపై తప్పుడు ప్రచారాలు చేస్తూ పుట్ట మధూకర్‌కు అవకాశం ఇస్తే దోచుకుంటాడని ప్రజలను మభ్యపెట్టి మోసం చేశారని, కాంగ్రెస్ మోసాన్ని పసిగట్టిన మంథని ప్రజలు 2014లో ఈ మట్టిలో పుట్టిన బిడ్డగా తనకు అవకాశం కల్పించారని అన్నారు. అయితే అనేక ఏండ్లు మంథనిని పరిపాలించిన ఒకే కుటుంబపాలనలో ఇక్కడి ప్రజలు అనేక ఇబ్బందులుపడ్డారని గ్రహించి అప్పటి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన పుట్ట శైలజతో మంథనిని గొప్పగా తీర్చిదిద్దాలనే ఆలోచన చేశామని అన్నారు. మొట్టమొదటగా మంథని మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్‌నగర్ వాసుల గురించి ఆలోచన చేసి బర్రెకుంటను శుభ్రంచేశామన్నారు. 40ఏండ్లలో ఏనాడు అంబేద్కర్‌నగర్ ప్రజలను మనుషులుగా చూడలేదని, కానీ తాము తమ బిడ్డలుగా బావించి బర్రెకుంట మురుగును బొక్కలవాగుకు మళ్లించామని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎక్కడికి పోయినా మంత్రపురిగా పేరుగాంచిన మంథని గురించి గొప్పలు చెప్పుకోవడానికే తప్ప గత పాలకులు చేసిందేమీ లేదని, ప్రజల కనీస అవసరాలు తీర్చని చరిత్ర కాంగ్రెస్‌పాలకులదని ఆయన విమర్శించారు. ప్రజల ఓట్లతో గెలిచి ప్రజలకు సేవకులుగా బాధ్యతగా పనిచేసి ఉంటే ఈనాడు మంథని రూపురేఖలు మారి ఉండేవని ఆయన అన్నారు. అయితే 40ఏండ్లలో జరుగని అభివృద్ధిని నాలుగేండ్లలో చేసి చూపిస్తే తనపై దుష్ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు సైతం ఆ ప్రచారాలనే నమ్ముతున్నారని అన్నారు. గత పాలకులు ఏం చేశారని ప్రశ్నించాల్సిన ప్రజలు ప్రశ్నించకపోవడం, ఆలోచన చేయకపోవడం మూలంగానే మోసపోతూనే ఉన్నామన్నారు. మోసం చేసే వారిది తప్పుకాదని, పదేపదే మోసపోయే మనదే తప్పు అని ఆయన గుర్తుచేశారు. తుమ్మలు, పందులు తిరిగే బొక్కలవాగును ఏనాడు పట్టించుకోలేదని, రూ.36కోట్ల నిధులు వస్తే నామమాత్రపు పనులు చేసి చేతులు దులుపుకున్నారని, కానీ తాము నాలుగేండ్లలో మరో రూ.36కోట్లు తీసుకువచ్చి సుందరంగా తీర్చిదిద్దామని, అలాగే రూ.8కోట్లతో చెక్‌డ్యాం నిర్మించి ఆహ్లాదకరంగా మార్చామన్నారు. రాబోయే రోజుల్లో బొక్కలవాగులో బోట్లు తిప్పుతామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అరకొరగా నిధులు తీసుకువచ్చి కాంగ్రెస్‌కార్యకర్తల జేబులు నింపారే కానీ ప్రజల అవసరాలను గుర్తించలేదన్నారు.

నాటి నుంచి నేటి వరకు మంథని ప్రజలను చీకట్లోనే ఉంచాలన్నదే కాంగ్రెస్‌పార్టీ పాలకుల నైజమని ఆయన స్పష్టం చేశారు. గాంధీ ఆశయాలే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, గాంధీమార్గమే తమ మార్గమని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్‌పార్టీ పాలకులు మంథని నడిబొడ్డున వర్తక వ్యాపారులు ఏర్పాటు చేసుకున్న మహాత్మాగాంధీ విగ్రహం శిథిలమై పోయినా పట్టించుకోలేదని, గాంధీని గౌరవించని పార్టీ కాంగ్రెస్ పార్టీనేనని ఆయన విమర్శించారు. మంథనిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్నదే మా ఆకాంక్ష అని, ఈ క్రమంలో మంథని మున్సిపాలిటీకి నిధులు తీసుకువచ్చి సుందరీకరణపై దృష్టిసారించామన్నారు. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగిన తనలాంటి వారికే ఈ ప్రాంతంపై ప్రేమ ఉంటుందని, ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడ మన ఓట్లతో అధికారంలోకి వచ్చిన వారు ఎందుకు పట్టించుకుంటారని ఆయన ప్రశ్నించారు. విదేశాల్లో ఉండే మంథనికి చెందిన వాళ్లు ఇక్కడకు వస్తే ఇక్కడే ఉండాలని అనిపించే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నదే మా లక్ష్యమని అన్నారు. ఆనాడు మంథని గ్రామపంచాయతీ సర్పంచ్‌లుగా ఉన్నవారు ఏ మాత్రం ప్రజల గురించి ఆలోచన చేయకపోవడం బాధాకరమని, ఈ క్రమంలో పుట్ట శైలజకు సర్పంచ్‌గా, మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పగించడంతో మంథనికి అభివృద్ధి బాటలు పడుతున్నాయని ఆయన వివరించారు. ఆనాడు గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులకు సక్రమంగా వేతనాలు చెల్లించలేదని, తాను పలుమార్లు అప్పటి సర్పంచ్‌లను కోరినా పట్టించుకోలేదని ఆయన వాపోయారు. కానీ ఈనాడు మున్సిపల్‌లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి కలెక్టర్‌కు ఎలా నెలనెలా వేతనాలు వస్తాయో అదే రీతిలో కార్మికులకు వేతనాలు చెల్లిస్తున్నామని ఆయన గుర్తు చేశారు. వ్యాపార కేంద్రంగా ఉండే మంథనిలోని వ్యాపారుల సంక్షేమం కోసం అనేక ప్రణాళికలు తయారు చేస్తన్నామని, ఇందులో బాగంగా మున్సిపల్ దుకాణ సముదాయంపై మరో అంతస్తు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అలాగే పన్నుల బారం తగ్గించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. రాబోయే రోజుల్లో మంథని రూపురేఖలు మార్చి అభివృద్ధిచేస్తామని, బర్రెకుంటను ఇతర చెరువుల్లా శుభ్రమైన నీళ్లతో నింపి అంబేద్కర్ విగ్రహాన్నిఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. నాడు నేడు మంథని మార్పుపై ప్రజలు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని, మనం చర్చించుకోకపోతే మళ్లా మోసం చేసే వాళ్లు మన ముందుకు వస్తారని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఔవబిటశ్రీతిలీ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపీపీ కొండ శంకర్, రైతుబంధు అధ్యక్షుడు ఆకుల కిరణ్, మున్సిపల్ కమిషనర్ యు శారద లతో పాటు కౌన్సిలర్ లు, కో ఆప్షన్ మెంబర్లు పాల్గొన్నారు.

### పెద్ద అంబర్‌పేట్ పురపాలికలో

# ఘణంగా పట్టణ ప్రగతి దినోత్సవం





మానవహారంలో పాల్గొన్న పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు,సిబ్బంది, పట్లణ ప్రగతి దినోత్సవాన్ని పురస్కరించుకొని కమీషనర్ సత్యనారాయణ రెడ్డిని సన్మానిస్తున్న చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్‌లు

**అబ్దుల్లాపూర్‌మెట్ – పభాత సూర్యుడు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రగతి దినోత్సవాన్ని మున్సిపల్ కమీషనర్ బైరి సత్యనారాయణ రెడ్డి ఆద్వర్యంలో పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం ఘణంగా నిర్వహించారు. మున్సిపాలిటీ కార్యలయం ఆవరణంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసారు. జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో రంగోళి కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద అంబర్‌పేట్ కూడలి నుండి ర్యాలి నిర్వహించి, పారిశుధ్య కార్మికులు, మున్సిపాలిటీ సిబ్బంది,అధికారులు మరియూ ప్రజాపత్రినిధులతో తెలంగాణ ఆకృతిలో మానవహారం చేశారు. అనంతరం ఏర్పాటుల చేసిన సభలో సాధించిన ప్రగతిని వివరించారు. రంగవళ్ళిలో పాల్గొన్న వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి, వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్లులు తదితరులు పాల్గొన్నారు.

### మంథని మత్స్య సహకార సంఘం శాశ్వత భవన నిర్మాణానికి

## నిధులు కేటాయించండి

**-అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు పోతరవేని క్రాంతి**

**మంథని – ప్రభాత సూర్యుడు :**

మంథని మున్సిపాలిటీలో జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా మంథని మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పోతరవేని క్రాంతి కుమార్ మత్స్య సహకార సంఘం శాశ్వత భవనానికి నిధులు మంజూరు చేయాలని పెద్దపెల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం అందజేశారు.

మంథని పట్టణంలో సుమారు 200 మంది మత్స్యకారులు పరిశ్రమను బలోపేతం చేయడానికి చేపలు పట్టడమే జీవనోపాధిగా ఎంచుకొని జీవనాన్ని కొనసాగిస్తున్నారని వారికి ఇప్పటికీ సరైన భవనం లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నందున ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు మంజూరు చేయవలసిందిగా అడిషనల్ కలెక్టర్ దీపక్ కుమార్ ని, మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ ను కోరి వినతి పత్రం అందజేశారు.దానికి వారు సానుకూలంగా స్పందించి త్వరలో దీనికి సంబంధించిన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బోయిన్ పేట్ ఆరో వార్డు కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షుడు నరెడ్ల కిరణ్, డైరెక్టర్లు గుండా సాగర్, బయ్య రాజేష్, మాజీ అధ్యక్షులు సబ్బని సమ్మయ్య, సభ్యులు సబ్బని సంతోష్,మూగ రవి అధిక సంఖ్యలో మత్స్యకార్మికులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLA-PURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICA-TION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com